పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


పశువుల ఆరోగ్యం పట్ల రైతులు ఎప్పటికప్పుడు పశువైద్యులను సంప్రదించాలని పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ కె.వెంకట్రావు కోరారు. చల్లపల్లి పశువుల ఆసుపత్రి వద్ద బుధవారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని డాక్టర్ వెంకటరావు, ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు బి.నాగేశ్వరరావులు సందర్శించి పలు సూచనలు చేశారు. శిబిరంలో పశు వైద్యాధికారులు డాక్టర్ ఎం.నిరోషా, డాక్టర్ ఆకుల రమేష్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ కెవి.రామారావు, పశుసంవర్ధక సంచాలకులు గొలకోటి గాంధీ పశువులకు వైద్య సేవలు అందించారు. శిబిరంలో 52 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి చికిత్స అందించి 84 పశువులకు గొంతు వాపు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. రైతులకు లేగ దూడలకు ఏలిక పాము వ్యాధి నిరోధక మందులు అందజేశారు. గోపాలమిత్ర నిమ్మకాయల కృష్ణ, సిబ్బంది అక్కల ప్రదీప్, షకీలా బేగం పాల్గొన్నారు.

ఎన్నికల ఫలితాలపై టెన్షన్..

- కొనసాగుతన్న ఉత్కంఠ
- మూడు రోజుల్లో ఎగ్జిట్ పోల్స్
- అభ్యర్థులు, నేతల ఎదురుచూపులు
- పోలింగ్ సరళి, ఓటింగ్‌పై అంతర్మథనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో క్షణమొక యుగంలా మారింది. ఈ నెల 13న ఘణనీయంగా పోలింగ్ నమోదైన విషయం విదితమే. పెరిగిన ఓటింగ్ శాతం అధికార వైసిపికి అనుకూలమో..? ప్రతిపక్ష టిడిపికి అనుకూలమో..? అనే సందేహం సర్వత్రా వ్యక్తమవుతోంది. రాజకీయ విశ్లేషకులు సైతం ఓటరు నాడి పట్టుకోలేక పోయారు. ఎలక్షన్ కమిషన్ జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నట్టు ప్రకటించిన విషయం విదితమే. అయితే జూన్ 1వ తేదీన ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో అభ్యర్థులు, నేతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసి రెండు వారాలు పూర్తయింది. అయితే ఇప్పటికీ ఓటింగ్ సరళి, ఫలితాలపై సర్వత్రా చర్చలు సాగుతున్నాయి. పోటీలోని అభ్యర్థులు, ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలతో పాటు. సాధారణ జనంలోనూ గెలుపు ఓటములపై ఉత్కంఠ నెలకొంది. ఏ ఇద్దరు కలిసినా మీ నియోజకవర్గం పరిస్థితి ఏమిటంటూ ఆరా తీయడం సర్వసాధారణంగా మారింది. ఎన్నికల ప్రచారం, ఓటింగ్‌పై దష్టి పెట్టిన అభ్యర్థులు, నాయకులు పోలింగ్ తరువాత కొందరు రిలాక్స్ అయ్యారు. కానీ జిల్లాలోని అనేక నియోజకవర్గాల్లోని ముఖ్య నాయకులు ఇప్పటికీ ఎన్నికల మూడ్ నుంచి బయటపడడం లేదు. ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు పోలింగ్ తరువాత ఇతర ప్రాంతాలకు వెళ్లినా మిగిలిన వారంతా స్థానికంగానే ఉన్నారు. వీరితో పాటు టూర్లలో ఉన్న వారు కూడా జూన్ నాలుగో తేదీ కోసం ఎదురుచూస్తున్నారు.



మరో 3 రోజులలో ఎగ్జిట్ పోల్స్

జూన్ 1న ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. జిల్లాలో గెలుపుపై ఎవరికివారే ధీమా వ్యక్తం చేస్తున్నాప అధికార, ప్రతిపక్ష నేతలకు గడువు తేదీ దగ్గర పడటంతో వణుకు మొదలైంది. నాయకులు తాము పెట్టిన ఖర్చు లెక్కలు తేల్చుకునే పనిలో తొలుత ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్న నేపథ్యంలో ఆశాజనకమైన ఫలితాలొస్తాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇప్పటికీ ముఖ్య నాయకులతో సమాలోచనలు జరుపుతూనే ఉన్నారు. పోలింగ్ తీరు, పెరిగిన ఓటింగ్ శాతం, బూత్‌ల వారీగా ఓట్ల వివరాలను పరిశీలిస్తూ.. ఒకటికి, పదిసార్లు లెక్కలు వేసుకుంటున్నారు. కొన్ని నియోజకవర్గాలకు చెందిన ముఖ్య ఉన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో భారీగా ఖర్చు పెట్టిన అధికారపార్టీకి చెందిన నలుగురైదుగురు అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్టు చెబుతున్నారు. ఎన్నికల రంగంలోకి దిగిన తరువాత ఖర్చుకు చూసుకోలేదని, ఓటింగ్ తీరు ఆశాజనకంగా లేదన్న భావనలో పలువురున్నారంటున్నారు. మరోవైపు పెద్దఎత్తున సాగుతున్న బెట్టింగ్‌పై మాట్లాడుకుంటూనే ఏయే నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారన్న దానిపై విశ్లేషణలు చేస్తున్నారు.

పోలింగ్ సరళి, ఓటింగ్ తీరుపై అంతర్మథనం

జిల్లాలో ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానాలకుగాను ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయన్న అంశంపైనా జోరుగా చర్చ జరుగుతోంది. టి, టిఫిన్ షాపుల నుంచి షాపింగ్‌మాల్స్ వరకు.. ఎక్కడ చూసినా ఫలితాలపైనే చర్చ నడుస్తోంది. ఎన్నికల ఫలితాలకు సంబంధించిన అనేక సర్వే సంస్థలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. వీటిలో ఒక్కో నియోజకవర్గం ఫలితం ఒక్కోలా ఉంటోంది. ఈ నేపథ్యంలో పోలింగ్ సరళి, ఓటింగ్ తీరుపై అంతర్మథనం మొదలైంది. క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టిన ప్రతిసారీ అభ్యర్థులు, అనుచరులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయి. రాష్ట్రస్థాయిలో కూటమి, వైసిపి నుంచి పోటీ చేసిన అభ్యర్థుల్లో కొందరు ఐవిఆర్ఎస్ ద్వారా ఓట్లేసిన అభ్యర్థులకు ఫోన్లు చేయించి ఫలితాలపై అంచనాకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కాల్స్‌కు సైతం అత్యధిక మంది స్పందించడం లేదని తెలుస్తోంది. ఏదేమైనా అభ్యర్థుల భవితవ్యం తేలాలంటే మరో ఆరు రోజులు ఆగాల్సిందే.

పూడికతీత పనులు వేగంగా చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పంట కాలవలు మురుగు కాలవలు పూడికతీత పనులు తక్షణమే పూర్తి చేయాలని ప్రధాన పంట కాలవల్లో ఆక్రమణలు తొలగించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక గొల్లగూడెంలోని కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అప్పారి వెంకటేశ్వరరావు, పీతల రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రకతి వైపరీత్యాలు సంభవిస్తున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రధాన పంట కాలవలు మురుగు డ్రెయిన్లు ఆధునికీకరణ చేపట్టకపోవడంతో వరి సాగు చేసేటువంటి పంటలన్నీ కూడా ముంపునకు గురై చేతికి వచ్చిన పంట నాశనం అయ్యి రైతులు దివాలా అవుతున్నారని అన్నారు. ఈ వేసవికాలంలో పంట కాలువలు ప్రధానమైన మురుగు డ్రెయిన్లు తక్షణం పూడుకుతీత పనులు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. చాలామంది ప్రధాన పంట కాలువలు మురుగు కాలవలు ఆక్రమణ గురి చేస్తున్నారని వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు పంటకాలవల్లో కొంతమంది దుర్మార్గులు సెప్టిక్ ట్యాంక్ నుంచి వచ్చే వ్యర్థాలను వంట కాలువల్లోకి వదులుతున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వచ్చే సీజన్లో రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకు రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కౌలు రైతులకు ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉప్పలగుప్తం రెబ్బలపల్లి తదితరు గ్రామాల్లో స్లూయిజుల నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాటికాయలు ఉదయ భాస్కర్, శ్రీను రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీతల రామచంద్రరరావు

తాగునీటి కోసం మహిళల ఆందోళన

ప్రజాశక్తి -మామిడికుదురు

తాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు బుధవారం ఆందోళన చేశారు. పెదపట్నంలంక శివారు గెడ్డం వారి ఎస్‌సి ప్రాంతంలె గత నెల రోజులుగా మంచినీటి సమస్యతో అల్లాడుతున్నామని మహిళలు తెలిపారు. కనీసం తాగడానికి మంచి నీరు లేక నోరుఎండిపోతున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారన్నారు. ఎన్నిసార్లు అధికారులు చుట్టూ తిరిగిన ఫోటోలు తీసుకుని వెళ్తున్నారు తప్ప ఇప్పటివరకు మంచినీరు మా ప్రాంతానికి ఇవ్వలేదని మండుతున్న ఎండల్లో పిల్లా పాపలతో అల్లాడిపోతున్నామన్నారు. తక్షణం జిల్లా కలెక్టర్ స్పందించి మాకు మంచి నీటి సౌకర్యం కల్పించి మా దాహార్తిని తీర్చాలని ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో కలెక్టరేట్ ని ముట్టడిస్తామని మహిళలు హెచ్చరించారు.



పెదపట్నం లంకలో మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు, చిన్నారుల ఆందోళన

మండుతున్న ఎండలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వేసవి ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. మే నెలలో ఇప్పటివరకు గోదావరి జిల్లాల్లో నమోదు కాని 42 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి. రోహిణి కార్తిలో అల్పపీడనం వల్ల రెండు రోజులపాటు ఉష్ణోగ్రతలు తగ్గినట్టే తగ్గి బుధవారం కనీస స్థాయికి చేరుకున్నాయి. గత వారంలో 39 డిగ్రీల వరకు నమోదైన ఉష్ణోగ్రతలు ఈ వారానికి 42 డిగ్రీలకు చేరుకున్నాయి. సూర్య ప్రతాపానికి జనం బెంబేలెత్తిపోయారు. ఉదయం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపించడంతో సామాన్యులకు ముచ్చెమటలు పట్టాయి. మధ్యాహ్నం 12 గంటలకు మెయిన్ రోడ్లన్నీ కర్ఫ్యూ వాతావరణం తలపించాయి. ఎండల వేడి మీద తట్టుకోలేక వృద్ధులు విలవిల్లాడి పోయారు. మరోవైపు ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కపోత తో సతమతమవుతున్న జనానికి అప్రకటిత విద్యుత్ కోతలతో మరింతలలాడిపోయారు. మంగళవారం రాత్రి విద్యుత్ కోతలు మొదలు అవి బుధవారం కొనసాగాయి. ఒక పక్క విద్యుత్ కోసం మరోవైపు ఉక్క పూతతో జనం అల్లాడిపోయారు. మరో రెండు మూడు రోజులు పాటు ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైగా నవోదయ అవకాశం ఉండటంతో జనం మరింత భయపడుతున్నారు.



దాత పాపారావును అభినందిస్తున్న ఆలయ కమిటీ

రామాలయ అభివృద్ధికి రూ.1.08 లక్షల విరాళం

ప్రజాశక్తి -ఆలమూరు

మండలంలోని పెదపళ్ల తూర్పు వీధి రామాలయం అభివృద్ధికి ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు రూ. 1.08 లక్షల విరాళాన్ని ఆలయ పెద్దలకు బుధవారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి భారీ విరాళాన్ని అందజేసిన పాపారావును ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఆలయ నిర్మాణానికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని పాపారావు అన్నారు.

రేపు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ జి వెంకట రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాలు నందు సమావేశం జరుగుతుందని,ఈ సమావేశానికి కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు విధిగా సమావేశం హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున 144 సెక్షన్, 30 అమలులో ఉందని ఎస్ఐ ఎస్. శ్రీనివాస్ అన్నారు. బుధవారం అంకంపాలెం గ్రామంలో గ్రామపెద్దలతో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే నెల జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని దానితో పాటు సెక్షన్ 144 అలానే 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ముఖ్యంగా యువతకు ప్రజాతీర్పు ఏ విధంగా ఉన్న దానిని అంగీకరించి సంయమనంతో వ్యవహరించాలన్నారు. జూన్ 6న కోడ్ ముగిసేవరకు నలుగురుకు మించి గుమికూడటం గాని సమావేశమవడంగాని ర్యాలీ నిర్వహించడంకానీ బాణసంచా కాల్చడంగాని, డిజెలు పెట్టుకోవడం చేయకూడదన్నారు. ఎవరు కూడా ప్రతిపక్ష పార్టీలు నాయకులను కార్యకర్తలను కవ్వించే విధంగాను రెచ్చగొట్టే విధంగాను సోషల్ మీడియా వేదికలపై కాని, పాత్రికేయ సమావేశాల్లో కాని ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని పోస్టులు పెట్టకూడదని హెచ్చరించారు.

కౌంటింగ్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

జూన్ 4న నిర్వహించే ఎన్నికల కౌంటింగ్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు, ప్రజలకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కౌంటింగ్ రోజున గానీ, ఆ తరువాత గానీ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు వ్యవహరించాల్సి తీరును, ఎన్నికల నియమ, నిబంధనలను వివరించారు. కౌంటింగ్ రోజున కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సెక్షన్ 144తో పాటు, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. దీనిని దష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. కౌంటింగ్ అనంతరం బాణసంచా కాల్పులు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, విజయోత్సవ సంబరాలకు అనుమతి లేదన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు బుధవారం దాత విరాళం అందజేశారు. వైజాగ్‌కు చెందిన కాట్రేనిపాడు సత్యనారాయణ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు కాట్రేనిపాడు వీరవేణి ప్రతి సంవత్సరం జనవరి14న అన్నదానము జరిపించు నిమిత్తం రూ.11,116 విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. దాతకు ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందజేశారన్నారు.



దాతకు స్వామి వారి చిత్రపటం అందిసున్న ఆలయ సిబ్బంది

ఆర్ఎంపిలు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఆర్ఎంపిలు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఆర్ఎంపి వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ చెప్పిన వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆర్ఎంపి వైద్యుల సంఘం రామచంద్రపురం డివిజన్ సమావేశం డాక్టర్ ఎన్‌వి.కృష్ణారావు అధ్యక్షతన చెలికాని రామారావు భవనంలో బుధవారం నిర్వహించారు. సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని సమయాల్లోనూ అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ చెలికాని రామారావు మాట్లాడుతూ వత్తిపరంగా చేసిన వైద్యం వైద్యులకు మంచి గుర్తింపు తీసుకువస్తుందన్నారు. అదేవిధంగా రోగులకు మంచి సేవలు అందించే సంతప్తి ఉన్న వత్తి వైద్య వత్తి అని మంచి వైద్యునిగా ప్రతి ఒక్కరూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి డాక్టర్ సిహెచ్.దేవానంద్ సంఘపరమైన అంశాలను వివరించారు. సభకు జిల్లా నాయకులు డాక్టర్ కె వివి.సత్యనారాయణ, డాక్టర్ దంగేటి చినబాబు, రామచంద్రాపురం పట్టణ రూరల్ ప్రాంతాల నుంచి ఆర్ఎంపి వైద్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మిడ్డే మీల్స్ నిర్వాహకులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 'మధ్యాహ్న భోజన పథకం' నిర్వాహకులకు బుధవారం మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంఇఒ వరప్రసాదరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని అన్నారు. వంటలలో తగిన మోతాదులో పోషక విలువలు కలిగిన పదార్థాలు వినియోగించాలని కోరారు. మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోజు వారీ మెనూ ఏ విధంగా తయారుచేయాలో వివరించారు. పాఠశాలల్లో వంటలు చేస్తున్నప్పుడు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యల గురించి అగ్నిమాపక సిబ్బంది వారిచేత డెమో చేయించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంటల పోటీలు నిర్వహించడం వల్ల వారిలో ఉత్సాహపూరిత వాతావరణం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్ గా ఉపాధ్యాయులు ఎస్‌వివిఎన్ఎస్. ప్రసాద్, బిఎన్ వాసుకి వ్యవహరించారు.

దళిత కుటుంబంపై వివక్షకు కారకులను శిక్షించాలి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం దుడ్డువారి అగ్రహారం లో 30 ఏళ్లుగా జీవిస్తున్న తాళ్ళ పల్లేశ్వర రావు కుటుంబం పట్ల కులవివక్షకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఇంటి నుండి వీడియో కాల్ ద్వారా నేషనల్ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ కు బాధితుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ దళిత సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ ఈ దుశ్చర్య కు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం విదసం రాష్ట్ర సమితి నాయకులు, పిడిఎస్‌యు పౌర హక్కుల సంఘం, కెవిపిఎస్, దళిత ప్రజా సంఘాలు బాధితులను కలిసి నిజా నిజాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులతో వెళ్లి కలెక్టరు హిమాన్షు శుక్లా కు పిర్యాదు ప్రతిని అందజేశారు. ఈ సమస్య పై స్పందించి జాతీయ ఎస్‌సి కమిషన్ కలెక్టరు పంపిన నోటీసును కూడా కలెక్టరుకు అందజేశారు. విదసం సహాయ కన్వీనర్ ఈతలపాక సుజాత, విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు తదితరులు మాట్లాడారు. వినతి పత్రం పై కలెక్టరు స్పందిస్తూ బాధితులకు మానసిక ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకుంటామని, న్నికల కోడ్ ఉన్నందువల్ల వచ్చే నెల 5వ తేదీ నుండి రోడ్డు నిర్మాణానికి అదేశిస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో రేవు తిరుపతి రావు, జాజీ ఓంకార్, గుడివాడ ప్రసాద్, మందా శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం అమల దాసు బాబూ రావు, కెవిపిఎస్ నుంచి సెట్టు బత్తుల తులసీ రావు, బొంతు శ్యామ రవి ప్రకాష్ భాదితులు తాళ్ళ పల్లేశ్వర రావు, తాళ్ల ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద విదశం, కెవిపిఎస్, పిడిఎస్‌యు, దళిత ప్రజాసంఘాల నాయకులు

వివక్ష వాస్తవం

తాళ్ల పల్లేశ్వరరావు కుటుంబ సభ్యులపై జరుగుతున్న వివక్ష వాస్తవమైనదని ఎపి ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ నిర్ధారించింది. ఎలక్ట్రానిక్ మీడియా వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలను పరిగణలోకి తీసుకున్న ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం నిజ నిర్ధారణ కొరకు వారి కుటుంబ సభ్యులను కలసి వాస్తవ విషయాలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ని కలసి వినతిపత్రం సమర్పించి సమస్యని తక్షణమే పరిష్కరించాలని కోరారుకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల నకుల రాజు, ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఆర్థిక కార్యదర్శి సాధనాల సత్యనారాయణ, గెడ్డం ప్రదీప్, నేరేడుమిల్లి సత్యనారాయణ, నందిక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఉత్తమ ఫలితాల సాధనే 'ఎడ్యుకేర్' లక్ష్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

అనుభవిజ్ఞులైన అధ్యాపకులతో పటిష్టమైన ప్రణాళికను అనుసరిస్తూ విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా చక్కటి ప్రణాళిక, ప్రత్యేక శ్రద్ధతో ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దుతామని ఎడ్యుకేర్ గ్లోబల్ క్యాంపస్ కరస్పాండెంట్ కోటిపల్లి మురార్జీ, డైరెక్టర్ కె.సత్యవాణి తెలిపారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వం ఏదైనా సాధించాలనే పట్టుదల ఉంటే విజయం వరిస్తుందని అన్నారు. రూ.లక్షలతో సాధ్యం కానిది లక్ష్యంతో సాధ్యమని రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో ఎడ్యుకేర్ జూనియర్ కళాశాల ఐఐటీ, ఎన్ఇఇటి అకాడమీ తాటిపాక విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు.



జెఇఇ మెయిన్స్‌లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ పర్సంటైల్స్

ఇంటర్ తర్వాత అద్వితీయంగా-2024 జెఇఇ మెయిన్స్ లో వరుసగా మూడవసారి జిల్లాలోని ఉత్తమ పర్యం టైల్స్ సాధించామన్నారు. 2022-23లో ప్రతిష్టాత్మకమైన ఐఐటి మరియు ఎన్ఐటిల్లో తమ విద్యార్థులు సీట్లు సాధించారన్నారు. ఐఐటి హైదరాబాద్, పూణేలలో జె.పుష్పిత, ఎన్.జాహ్నవి సాయి, ఎన్ఐటి తిరుచ్చిల్లో ఎఫ్‌డి.అబ్దుల్లా, వి.హిమవర్షిణిలు, మెడిసిన్ మరియు అగ్రికల్చర్ విభాగాల్లో వై.కావ్య శిల్ప ఎంబిబిఎస్ (రాజమహేంద్రవరం), ప్రజ్ఞ సాయి (ఆచార్యరంగా యూనివర్సిటీ), అండాలు (ప్రభుత్వ హార్టీకల్చర్ ప్రకాశం జిల్లా), ఎన్.సిరివర్షిణి (తాడేపల్లిగూడెం)ల్లో సీట్లు సాధించారన్నారు.

ఇంటర్‌లో అత్యుత్తమం


ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసిలో ఎస్.రమ్య శ్రీ 434/440 సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. కె. అంజు ప్రణవి ఎంపిసి 463/470, ఐ.జితేంద్ర ఎంపిసి 462/470, మార్కులతో పట్టణ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో నిలిచారు. ఇంటర్ రెండో సంవత్సరం ఫలితాల్లో కొణిదెల పూజ ఎంపిసి 981, జి.వల్లీ శ్రీ 965 మార్కులతో పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.

పది ఫలితాల్లో

పది ఫలితాలలో ఎం.ప్రీతి 581 మార్కులు, ఆర్.తరుణ్ తేజ 576, సిహెచ్.ఝాన్సీలక్ష్మి 567 మార్కులు, కెఎస్‌వి.లక్ష్మీ 567, ఎంటిఎస్.మహాలక్ష్మి 558, ఎస్‌జెఎస్.హరిణి 554 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. 27 మంది 500 పైన, 16 మంది 450 పైగా మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.



ఐఐటి ఆల్ ఇండియా ర్యాంకర్ పుష్పితకు అభినందనలు తెలుపుతున్న కరెస్పాండెంట్ మురార్జీ, డైరెక్టర్ కె.సత్యవాణి



ఎడ్యుకేర్ గ్లోబల్ క్యాంపస్

అంతర్జాతీయ ప్రమాణాలతో చిన్నారుల కోసం

అంతర్జాతీయ ప్రమాణాలతో చిన్నారుల కొరకు 216 జాతీయ రహదారిలో నగరం గెద్దాడ సమీపంలో సిబిఎస్ఇ స్కూల్ నిర్మాణం జరుగుతోంది. గ్లోబల్ క్యాంపస్ యోగశాల, ఆర్ట్ స్టుడియో, మ్యూజిక్ థియేటర్, అవుట్ డోర్ ఆడిటోరియం, తదితర హంగులతో గ్లోబల్ క్యాంపస్ నిర్మితమవుతోంది.



-కె.మురార్జీ కరస్పాండెంట్ ఎడ్యుకేర్ గ్లోబల్ క్యాంపస్

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని బస్ కాంప్లెక్స్‌కి వెళ్ళే దారిలో ఈనెల 21న అపస్మారక స్థితిలో పడి ఉన్న సుమారు 50 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తిని గుర్తించి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండల పరిధిలోని సూరయ్యపేట వెళ్లే రహదారిలో బుధవారం రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. తాళ్లపూడి పోలీసులు చెప్పిన వివరాల మేరకు... ఈ ప్రమాదంలో బందారు శ్రీనివాస్ (25) మృతి చెందగా ఆయన స్నేహితుడు లక్ష్మణ్ గాయాల పాలయ్యారు. గాయాల పాలైన లక్ష్మణ్‌ను స్థానిక స్టార్ ఆసుపత్రిలో ప్రాథమిక వైద్య సేవలు అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు తాళ్లపూడి ఎస్ఐ శ్యామ్‌సుందర్ తెలిపారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని రాజులు కొత్తూరు గ్రామ సమీపంలో బి.వెంకటాపురం వద్ద ఈ నెల 19న జరిగిన హత్యకేసులో నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ వివరాలను సిఐ ఎన్ఎవిఎస్.మూర్తి బుధవారం వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన నందిగం ప్రవీణ్ అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం కేశవరం లోని డెక్కన్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. 18వ తేదీ రాత్రి తుని ఆర్‌టిసి కాంప్లెక్స్ పక్కనే ఒంటరిగా ఉన్న కోర కుమారిని తన కామవాంఛ తీర్చడం కోసం కొంత నగదును చెల్లించి తాను అద్దెకి ఉంటున్న ఇంటికి తీసుకెళ్లాడు. ప్రవీణ్ ఆమెతో సంతృప్తి చెందలేదు. దీంతో బలవంతం చేశాడు. ఆమె కేకలు వేసింది. ఇరుగుపొరుగు వారు వస్తారని అనుమానంతో కుమారి గొంతు నొక్కి హత్య చేశాడు. మృతదేహాన్ని ప్లాస్టిక్ సంచిలో కట్టి రాజులు కొత్తూరు సమీపంలో వెంకటాపురం గ్రామం రోడ్డు పక్కన పడేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. నిందితుడు ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితుని పట్టుకున్న తుని రూరల్ ఎస్ఐ డి.రమేష్‌బాబు, కోటనందూరు ఎస్ఐ బి.శంకర్రావు, తుని పట్టణ ఎస్ఐ జె.విజయబాబు, కోరంకి ఎస్ఐ ఎస్.రవికుమార్‌ను అభినందించారు. వీరికి నగదు రివార్డును ఎస్‌పి చేతుల మీదుగా అందజేశారు.

విద్యార్థులకు విజ్ఞాన శిక్షణ క్యాంప్

ప్రజాశక్తి-పెరవలి

ముక్కామల శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ రిసోర్స్ పర్సన్ కె.మధులీల ఆధ్వర్యాన విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. పరోపకారి నీతికథ అర్థమయ్యే విధంగా విద్యార్థులకు చెపాపరు. విద్యార్థులతో చెస్, లూడో ఆడించారు. భారతదేశంలోని నదులు ప్రవాహాలు వాటి ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతల ఎంపిక, స్పోకెన్ ఇంగ్లీష్, విద్యార్థులకు ఇష్టమైన కథల పుస్తకాల చదివించడం, పుస్తక సమీక్ష నిర్వహించారు. విరామ సమయంలో విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కె.విశ్వనాథం కె.భవాని, మధులీల, గ్రంథాలయ అధికారి ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యానాంలో డిప్యూటీ సిఇఒ పర్యటన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి డిప్యూటీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ తిల్లైవేలు బుధవారం యానాంలో పర్యటించారు. ఈ సందర్భంగా యానాంలో కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక ఎస్ఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్రూమ్, కౌటింగ్ హాలును పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పుదుచ్చేరిలో ప్రధాన ఎన్నికల కార్యాలయానికి కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. కౌటింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామన్నారు. ఓట్ల లెక్కింపునకు పగడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు గురించి అధికారులతో సమీక్షించామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి, ఎస్పి రాజశేఖరన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి

- 8 గంటల నుంచే సూర్యప్రతాపం
- సాయంత్రమూ వదలని వేడి గాలులు
- రోహిణీ కార్తె ప్రభావం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రోహిణి కార్తె ప్రభావంతో ఎండలు దంచి కొడుతున్నాయి. గత నాలుగు రోజులుగా వరుసగా తీవ్ర వడ గాడ్పులు వీస్తున్నాయి. బుధవారం కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు గాడ్పుల తీవ్రత కొనసాగింది. జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ప్రజలు భయపడిపోయారు. అత్యవసర పనులపై వచ్చినవారు ఎండ వేడికి ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అయ్యారు. మధ్యాహ్నానికి ఇళ్లు నిప్పుల కుంపటిలా మారాయి.


నిర్మానుష్యంగా మారిని కాకినాడ -కత్తిపూడి జాతీయ రహదారి

ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలతోపాటు అమలాపురం, మండపేట, తుని, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోటలలో 40 డిగ్రీల గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పట్టణ, నగర శివారు ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగుతుంది. తుని, అమలాపురంలలో 39 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండు, మూడు రోజుల వరకు జిల్లాలో వడగాడ్పులు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించింది. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం 6 గంటలు అయినా వేడి తగ్గడం లేదు.

బయటకు రావాలంటే భయం భయం

నిత్యం పచ్చగా కళకళలాగే ఉమ్మడి జిల్లాలో భిన్న వాతావరణం నెలకొంది. కోనసీమలో సైతం భానుడు బగ్గుమంటున్నాడు. అక్కడ గ్యాస్ కార్యకలాపాలు వలన వాతావరణంలో కాలుష్యం అధికమవ్వడంతో వేడి పెరిగింది. ఎండలకు బయటకు వెళ్ళడానికి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణాలు చేస్తున్నారు. మిట్ట మధ్యాహ్నం ఇంట్లో నుంచి కాలు బయటపెట్టలేని పరిస్థితి నెలకొంది. ఎండల బారి నుంచి రక్షణ పొందాలంటే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

వ్యాపారాలు వెలవెల

కర్ఫ్యూ వాతావరణం నెలకొనడంతో ఉదయం 11 గంటల వరకే అమ్మకాలకు అవకాశం ఉంది. దాంతో పలు వ్యాపారాలు ఇప్పటికే చాలా వరకు దెబ్బతిన్న పరిస్థితులు నెలకొన్నాయి. అనేకమంది చిరు వ్యాపారులు ఉపాధిని కోల్పోయి వారి కుటుంబ జీవనం కష్టంగా మారింది. ఇప్పుడిప్పుడే వ్యాపారాలు పుంజుకుంటున్నాయని భావిస్తున్న సమయంలో మళ్లీ ఎండలు మండిపోతున్న వేళ కొద్దిమేర జరుగుతున్న వ్యాపారాలు పూర్తిగా బోర్లా పడ్డాయి. కొనే వారు రాక, బేరాలు లేక చిరు వ్యాపారాలన్నీ వెలవెలబోతున్నాయి.

ఉపాధి కూలీలు వెతలు

ఎండ వేడిమిని తట్టుకోలేక ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పని ప్రదేశంలో అధికారులు సరైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో పలు చోట్ల చల్లని మజ్జిగ, తాగునీరు పంపిణీ సక్రమంగా జరగలేదని ఆరోపణలు వచ్చాయి. నీడ కోసం వేయాల్సిన టెంట్లు కూడా కొన్ని ప్రాంతాల్లో సక్రమంగా వేయలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 8 గంటలకే వేడి పెరుగుతుండడం వలన పనులు చేయలేకపోతున్నామని కూలీలంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వడదెబ్బకు విలవిల

వడదెబ్బతో ప్రజలు ప్రతి ఏడాది అధిక సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది వడదెబ్బకు గురై తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. శరీర ఉష్ణోగ్రత 106 డిగ్రీ ఫారెన్‌హీట్ దాటితే వదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. కళ్లు తిరగడం తీవ్రమైన తలనొప్పి, గుండె దడ, చెమట ఎక్కువగా రావడం, కిడ్నీ చెడిపోవడం, పిట్స్ రావడం తదితర లక్షణాలు బయటపడుతున్నాయి.

ఉపశమనం కోసం పరుగులు

ప్రజలు ఎండల తీవ్రతకు అల్లాడిపోతున్నారు. వేడి తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు చల్లని పానీయాల కోసం ఎక్కడ బడితే అక్కడ నిలిచిపోతున్నారు. కొబ్బరి నీళ్లు, కర్బుజా, పండ్ల రసాలు, చెరకు రసం ఇతర పానీయాలు తాగుతున్నారు. ఎండలు మండుతుండడంతో ఆయా మండల కేంద్రాల్లో కుల్‌డ్రింక్ షాపులు, జ్యూస్ సెంటర్లు ఎక్కువయ్యాయి. ఎండలో తిరిగే వాహనదారులు, కార్యాలయాల్లో పని చేసేవారు, ఫీల్డ్ వర్క్ చేసేవారు వేడిమికి తట్టుకోలేక కాసేపు సేద తీరేందుకు వీటిని ఆశ్రయిస్తున్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగ తాయారు ఆదేశించారు. బుధవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీటి బోర్లు, స్పాట్ డెలివరీ ట్యాంకులు, ఓవర్ హెడ్ ట్యాంకులు, మంచి నీరు సరఫరా జరిగే పైపులైన్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలన్నారు. ఏ రోజు చెత్త పోగులను ఆరోజే తొలగించే ఏర్పాటు చేయాలన్నారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రధాన


సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్

రహదారి డివైడరులో పర్యవేక్షణ లోపంతో మొక్కలు ఎండిపోతున్నాయన్నారు. ఈ మొక్కలను సంరక్షించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కే.పద్మావతి, మేనేజర్ జ్యోతిరాణి, డిఇఇ ఆదినారాయణరావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులు, వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మన పెద్దాపురం ఫేస్‌బుక్ బృందం ఆధ్వర్యంలో ప్రతి బుధవారం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న గర్భిణుల అన్నదానం కార్యక్రమంలో భాగంగా బుధవారం 120 మంది గర్భిణులు, 80 మంది వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రి మోహన్, శంకర్, మనోజ్ పాల్గొన్నారు. మన పెద్దాపురం ఫేస్‌బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ సూపర్ స్టార్ కష్ణ 81 వ జయంతి సందర్భంగా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన గర్భిణీలకు, వృద్ధులకు అన్నదానం చేసినట్లు తెలిపారు.


గర్భిణులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం

కరప: కరప గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు రిటైర్డ్ చీఫ్ లెబర్ కమిషనర్ వి.శ్రీనువాసురావు రూ.10 వేల నగదును సాయం చేశారు. కరప శివారు రామకంచిరాజు నగర్‌కు చెందిన చోడబత్తుల అబ్బాయి దీర్ఘ కాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. అలాగే మెరక వీధికి చెందిన నక్క సీతారత్నం క్యాన్సర్ వ్యాధితో ఇటివలే మరణించారు. ఆ కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు విజ్ఞప్తి మేరకు శ్రీనువాసురావు ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. బాధితులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

అమలుకాని పింఛను పంపిణీ సర్క్యులర్

ప్రజాశక్తి - మామిడికుదురు

పింఛన్ కానుక నగదు పథకం ద్వారా ప్రతి నెలా పింఛను నగదును గ్రామ సచివాలయం ఖాతాకు జమ చేస్తారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామీణాభివద్ధి శాఖ ఎపి ప్రభుత్వం నగదు విత్ డ్రా పంపిణీ విధి విధానాలపై సెప్టెంబర్ 2023 న జారీ చేసిన సర్క్యులర్ సూచనలు చాలా చోట్ల అమలు కావడం లేదు. వద్దులు, వికలాంగులు,అభయ హస్తం,చేనేత, ఒంటరి మహిళ,కల్లు గీత, వితంతు, మత్యకార, కిడ్నీ పెషెంట్, కళాకారులు, డిఎమ్‌హెచ్‌ఒ, డప్పు కళాకారులు, చర్మకారులు ఇలా 13 రకాలు ప్రతినెలా సుమారు రూ.1750 కోట్లలను పింఛన్ పంపిణీకి ప్రభుత్వం నిధులను సచివాలయ ఖాతాకు జమ చేస్తుంది.

విత్ డ్రాలకు ఆదేశాలు జారీ చేస్తాం



పింఛను కానుక నగదు విత్ డ్రా పంపిణీలపై పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్లు భాగస్వామ్యులు కావాల్సి ఉంది. చాలా చోట్ల పంచాయతీ కార్యదర్శుల కొరతతో వెల్ఫేర్ అసిస్టెంట్‌కి తోడుగా సచి వాలయ కార్యదర్శి లేదా మహిళా పోలీస్ విధులు నిర్వ హించేలా ఈ విషయమై ఆదేశాలు జారీ చేసి అమలు చేస్తాం.

-కారుపల్లి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ, మామిడికుదురు

వెల్ఫేర్ అసిస్టెంట్ ఒక్కరే విత్ డ్రా

పింఛను నగదు విత్ డ్రా చేయుటకు జిఒ ప్రకారం పంచాయతీ కార్యదర్శి మరియు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఇద్దరు బ్యాంకుకు వెళ్లి పింఛను నగదు విత్ డ్రా చేయవలసినదిగా సర్క్యులర్ లో ఆదేశించారు. జిల్లాలో చాలాచోట్ల సచివాలయాలలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఒక్కరే నగదు విత్ డ్రా చేయడానికి వెళ్లి అవస్థలు పడుతున్నారు. కొన్ని గ్రామ సచివాలయాల్లో నగదు పెద్ద మొత్తంలో విత్‌డ్రా చేసి ఒక్కరే సచివాలయానికి తీసుకుని వెళుతున్నప్పుడు నగదు దొంగతనం, లేదా మరేదైనా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వ నిధులు వథా చేయడమే కాకుండా ఎవరు బాధ్యులని చర్చ వినిపిస్తోంది. బ్యాంకులో నగదు విత్ డ్రా చేసి పంపిణీ చేసే వరకు బాద్యత వెల్ఫేర్ అసిస్టెంట్‌కే వదిలేయకుండా తగు జాగ్రత్తలతో పాటు నగదు పంపిణీ బాధ్యత కార్యదర్శి కూడా వెళ్లి నగదు విత్ డ్రా చేసి వెల్ఫేర్ అసిస్టెంట్ ఇచ్చే బాధ్యత ఇద్దరూ వహించవలసి ఉందని సర్కులర్‌లో సూచించడమే కాకుండా పంపిణీ పర్యవేక్షణ చేయవలసినదిగా కోరడమైనది. పింఛను పంపిణీలో బాగంగా పంచాయతీ సెక్రటరీ అందుబాటులో లేకపోతే సచివాలయ సెక్రటరీ వెల్ఫేర్ అసిస్టెంట్ కలసి పింఛను సొమ్ము బ్యాంకు నుండి నగదు విత్ డ్రా చేసి పింఛను పంపిణీ చేస్తే ఏవిధమైన ఇబ్బందులు తలెత్తవని పలువురు అభిప్రాయపడుతున్నారు.


పింఛను పంపిణీ చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ (ఫైల్)

వెల్ఫేర్ అసిస్టెంట్‌తో పాటు తోటి సిబ్బందిని పంపిస్తాం



బ్యాంకు నుంచి పింఛను నగదు విత్ డ్రా చేసేందుకు వెల్ఫేర్ కు తోడుగా సచివాలయ కార్యదర్శి లేదా తోటి సిబ్బంది పంపేందుకు చర్యలు తీసుకుంటాం. వద్దులకు పింఛను పంపిణీ లో బాగసాములు కాలేని సచివాలయాల ఉద్యోగులుపై దృష్టి సారించి పింఛను విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేస్తాం.

-కెఎన్‌బివివిఎస్‌ఎస్‌ఎస్‌వి.లక్ష్మి,ఎంపిడిఒ, అంబాజీపేట

కౌంటింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జూన్ నాలుగో తేదీన జరిగే ఓట్ల లెక్కింపునకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓ ట్ల లెక్కింపు కేంద్రాల సన్నద్ధతపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎక్కడ ఏ విధమైన పొరపాట్లకు తావులేకుండా పార దర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వ హించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. వెయ్యి మందికి పైగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసి స్టెంట్లు, సూక్ష్మ పరిశీలకులు తదితరులతో పాటు దాదాపు 400 మంది ఇతర సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియ, అనుబంధ విధుల్లో పాల్గొంటారని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తు న్నామని, సూక్ష్మ పరిశీలన, పాటుగా సీసీ కెమెరాల నిఘా ఉంటుందని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎంల్లోని ఓట్లను లెక్కించే ప్రక్రియలో భాగస్వాములు కానున్న కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వ ర్లకు నాణ్య మైన శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కట్టుదిట్టమైన భద్రత, బందోబస్తుకు చేసిన ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహిం చారని అదే స్ఫూర్తితో కౌంటింగ్ ప్రక్రియను సమష్టి కృషితో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు, జాప్యం లేకుండా ఫలి తాల వెల్లడికి తీసుకోవాల్సిన చర్య లను వివరించారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు వారి తరుపు ఏజెం ట్లకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. మీడియా కేంద్రం అన్ని వసతులతో ఏర్పాటు చేసి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు తాజా సమాచారాన్ని ప్రతి రౌండ్ వారిగా సకాలంలో అందించాలన్నారు. హై స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా సమాచారాన్ని వేగ వంతంగా అందించాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు స్ట్రాంగ్ రూమ్ తెరిచేందుకు కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 5.30గంట లకు లెక్కింపు కేంద్రానికి హాజరు కావాల న్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. ఏజెంట్లు పెన్ను, పెన్సిల్, 17 సి ఫారం, తెల్లకాగితం మాత్రమే తీసుకురావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. లెక్కింపు కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. లెక్కింపు కేంద్రం లోనికి ప్రవేశించే వారికి విధిగా పాస్ ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, అడ్మిన్ ఎస్‌పి ఎస్.ఖాదర్ బాషా, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జి.కేశవర్ధన రెడ్డి, వి.మదన్ మోహన్‌రావు, డివిఎస్.ఎల్లారావు, ఎ.శ్రీరామచంద్రమూర్తి, జివివి.సత్యనారాయణ, పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఎం ఝాన్సీ రాణి ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ శుక్లా ఇతరఉన్నతాధికారులు


క్షేత్రస్థాయిలో వాహన తనిఖీల్లో పాల్గొన్న ఎస్‌పి సతీష్‌కుమార్

జిల్లాలో 144 సెక్షన్ అమలు : ఎస్‌పి

ప్రజాశక్తి - పిఠాపురం

ఎన్నికల కౌంటింగ్, ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు సెక్షన్ 144 అమలులో ఉంటుందని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. బుధవారం పిఠాపురంలో డిఎస్‌పి కె.హనుమంతరావు ఆధ్వర్యంలో నాకా బందీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిత్రాడ, పాదగయ జంక్షన్, ఎఫ్‌కె పాలెం సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, చర్చ్ సెంటర్, ఉప్పాడ బస్‌స్టాండ్ సెంటర్ పలు ప్రాంతాల్లో వందలాది ద్విచక్ర వాహనాలను పోలీసులు సాయంత్రం 5గం నుంచి 7 గం వరకు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహన తనిఖీల ప్రక్రియను ఎస్‌పి సతీష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సజావుగా సాగేందుకు ముందస్తు చర్యలో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, లైసెన్సులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు ఉన్నవాటిని పోలీస్ స్టేషన్ తరలిస్తామని, సరైన ధ్రువపత్రాలు చూపిస్తే వాటిని వెంటనే వాహనదారులకు అప్పగిస్తామన్నారు. లేకుంటే కోర్టు ద్వారా తిరిగి వాహనాలను వాహనదారులు పొందవలసి ఉంటుందన్నారు. కౌంటింగ్ రోజు సెక్షన్ 144, పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంటుందని ఎవరైనా ఇలా వాహనాలపై తిరిగితే ఖచ్చితంగా వారి మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే పోలింగ్ రోజు జరిగిన చిన్న చిన్న సంఘటనలో పాల్గొన్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశామని, వారిపై సెస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. మొదటి కేసులో ఇన్వాల్వ్ అయినవారికి 41ఎ నోటీస్ ఇవ్వడం జరిగిందని, వాళ్ళు మరల వేరొక కేసులో ఉంటే వారిని కోర్టులో హాజరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డిఎస్‌పి ప్రమోద్, పిఠాపురం సిఐ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

30 నుంచి ఉచిత తరగతులు

ప్రజాశక్తి - కరప

జనవిజ్ఞాన వేదిక కరప మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ నుంచి కరప గ్రామంలో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఉచితంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డమూరి శ్రీ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని శివాలయం వీధిలో భవన నిర్మాణ కార్మికుల భవనంలో ఉదయం 8 గంటల నుంచి 10గంటల వరకు గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ఉచితంగా క్లాస్‌లు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యోగాసనాలపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో బుధవారం విద్యార్థులకు యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో వానపల్లి సత్యనారాయణ విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించి వారితో యోగాసనాలు వేయించారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగం బుల్లియ్య, బి.రాజేష్, బి.అరవింద్, టి.కాటమరాజు, రామారావు పాల్గొన్నారు.



యోగసానాల్లో విద్యార్థులు

టెన్త్ సప్లిమెంటరీ భౌతిక శాస్త్రం పరీక్షకు 1,171 మంది హాజరు

ప్రజాశక్తి- ముమ్మిడివరం

పదవ తరగతి సప్లమెంటరీ భౌతిక శాస్త్రం పరీక్షకు సంబంధించి జిల్లాలో 2085 మంది విద్యార్థుల హాజరు కావలసి ఉండగా 1171 మంది పరీక్షలకు హాజరైనట్లు బుధవారం డిఇఒ ఎం. కమల కుమారి తెలిపారు. జిల్లాలో వీరి కోసం 16 సెంటర్లు ఏర్పాటు చేయగా 1171 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 914 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, ఫ్లయింగ్ స్క్వాడ్ 4 పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు చేయగా డిఇఒ ఎం.కమల కుమారి 3, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎం.సురేష్ 2 పరీక్ష కేంద్రాల్లోనూ తనిఖీలు నిర్వహించారు. కాగా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కేంద్రంలో 81 మందికి కేవలం 18 మంది హాజరు కాగా 63 మంది గైర్హజరయ్యారని ఎంఇఒ బి.రమణశ్రీ తెలిపారు.

ఓట్ల లెకింపుపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి- రామచంద్రపురం

జూన్ 4న ఓట్ల లెక్కింపును పురస్కరించుకొని, రామచంద్రపురం మార్కెట్ సెంటర్‌లో పోలీసులు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. పట్టణ పరిధిలో ఎటువంటి కోట్లాటలు, గొడవలు జరగకుండా ప్రజలకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. జూన్ 6 వరకూ సెక్షన్ 144, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున, నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడడానికి వీలులేదని ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత కానీ ఎలక్షన్ ఫలితాలు విడుదలైన తర్వాత గానీ భావోద్వాగాలకు లోనయ్యి, ఇతరులను రెచ్చగొట్టడం గానీ, ఇతరుల మనోభావాలు దెబ్బ తినేటట్లు ప్రవర్తించడం గాని చేసినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సురేష్ బాబు హెచ్చరించారు. ఊరేగింపులు,బాణాసంచా కాల్చడం నిషేధించామన్నారు.

పవన్‌పై ఆరోపణలు తగవు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై వైసిపి నాయకుడు పితాని ఆరోపణలు తగవని ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక శ్రీ కష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం అవరణ లో బుధవారం విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పుండరిష్ మాట్లాడుతూ ఇటీవల ఒక న్యూస్ ఛానల్ డిబేట్లో వైసిపి పార్టీ నాయకుడు పితాని బాలకష్ణ జనసేనాని పైన, పార్టీ పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇకపై ఇటువంటి ఆరోపణలు చేస్తే జనసేన పార్టీ కూడా ఆరోపణలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. శెట్టి బలిజ సామాజిక వర్గానికి జనసేన పార్టీలో అన్యాయం జరిగిందని పితాని పేర్కొనడం హాస్యాస్పదం అన్నారు. సమావేశంలో గుద్దటి జమ్మి, దూడల స్వామి, మోకా బాల ప్రసాద్, అత్తిలి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతి కార్యాలయం, ఆదుర్రు

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

రి.క. నెం.1/2024 — తేది:29-05-2024

టెండరు ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, ఆదుర్రు గ్రామపంచాయతి 2024-2025 సం॥రంనకు ఈక్రింది షెడ్యూల్ దాఖలా సామాగ్రి సప్లయి చేయుటకు సీలు టెండర్లు ఈక్రింది సంతకం చేసిన వారిచే ది. 02-06-2024 తేదీ సోమవారం మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు స్వీకరించబడి అదేరోజు 2.30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూల్‌లో చూపిన విధంగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	2024-2025 సం॥రంనకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	200.00
2.	2024-2025 సం॥రంనకు బుక్స్ & ఫారమ్స్ సరఫరా	100.00
3.	2024-2025 సం॥రంనకు RWS పైప్‌లైన్ల విడిభాగములు సరఫరా	100.00
4.	2024-2025 సం॥రంనకు గ్రామపంచాయతి వీధి విద్యుత్ విడిభాగములు సరఫరా చేయుటకు	200.00
5.	2024-2025 సం॥రంనకు స్టేషనరీ సామాన్లు సరఫరా	100.00

సం/- బళ్ళ శ్రీనివాసరావు
సర్పంచ్
గ్రామపంచాయతి, ఆదుర్రు

సం/- బి.వి.వి.సత్యనారాయణ
పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, ఆదుర్రు